"అబ్బబ్బ! ముదనష్టపు పిలకబావా వీడూనూ ... చెవులు బద్దలు కొడుతున్నాడు" అంటూ శ్రీమతి కాఫీ కప్పు అందించింది.

రోడ్డుమీద సింహాచలం ఎడతెరిపి లేకండా సన్నాయి వాయిస్తున్నాడు.

"ఓ ఓ ఓ...పిలక బావయ్య ... పిలక బావయ్య"

ఆదివారం రోజంతా ఇంట్లో గడపమని ప్రభుత్వం మంజూరుచేసిన వీకెండ్. పిలక బావ కాస్తా శ్రీమతి మూడ్ చెడగొట్టేశాడు. శ్రీమతి మూడ్ ఒకసారి చెడిందంటే రోజంతా మూడీగానే వుంటుంది. అందుకే కొంచెం ఈజ్ చెయ్యాలనిపించి "ఏం? అంత కర్ణ కఠోరంగా లేదే?" అన్నాను. శ్రీమతి తారాజువ్వలా లేచింది.

"మీకేం? రోజంతా హాయిగా ఆఫీసులో గడుపుతారు. నేను వీడి సంగీతం వినలేక ఛస్తున్నాను. ఇదిగో చూడండి! వాణ్ణి పిలిచి కాస్త హెచ్చరించండి. లేదా ఈ కొంపయినా మార్చండి. ఏదో ఒకటి జరగాల్సిందే! అంతే" అని అల్టిమేటమ్ ఇచ్చి తుర్రుమంది.

సింహాచలాన్ని పిలిచి హెచ్చరించవలసిందిగా శ్రీమతి కొంతకాలంగా చెబుతూ వున్నమాట నిజమే కాని కొంపమార్చమనడం ఈ రోజే జరిగింది. అంటే సమస్య తీవ్రస్థాయికి చేరుకుందన్నమాట. ఏదో ఒక పరిష్కార మార్గం చూడకపోతే ఇంట్లో శాంతి భద్రతలకు ముప్పు కలగొచ్చు.

కాఫీ చప్పరిస్తూ శ్రీమతి పాయింట్‌ని అర్థం చేసుకోవాలని ప్రయత్నించాను. నిజమే! రోడ్డుమీద సింహాచలం సన్నాయి వాద్యం కొంచెం ఇబ్బందిగానే వుంది. క్రిందటి వారమంతా "అబ్బాయే పుడతాడూ..." దంచాడు. అంతకుముందొక వారం పదిరోజులు "గాంధి పుట్టిన దేశమా ఇది?" అని సందేశం వెదజల్లాడు. మధ్య మధ్యన "దమ్ ... మారో దమ్..." హిందీ పాటలు కూడా అందుకుంటాడు. ఒకపాట సాధన పట్టుకుంటే దాని అంతు తేల్చి మా ప్రాణాలు విసుగెత్తేదాకా వదలడు. పైగా ఒక వేళాపాళా అంటూ లేదు. ఉదయం పిలకబావ. మధ్యాహ్నం పిలకబావ. రాత్రిళ్లు పిల్లలు చదువుకునే వేళ పిలకబావ. పడుకునేప్పుడు పిలకబావ. విని విని విసుగెత్తదూ? మొదట్లో ఒక్కడే పాడుతుండేవాడు. తరువాత మరో ఇద్దరు కలిసి వాయించడం మొదలు బెట్టారు. ఒక వారం నుండీ ఒక డమ్మూకూడా కలిసింది.

సింహాచలం నాకు నెలకోసారి క్రాపు కత్తిరించి పోతుంటాడు! అదే పరిచయం. 'క్రాపులు చక్కగా కత్తిరించబడును, అనే బోర్డుతో మెయిన్‌రోడ్డు మీద ఒక చిన్న బడ్డీ షాపు. ప్రక్కనే ఒక చిన్న పాక. అందులో అతని సంసారం. ఒకసారి క్రాపు కత్తిరిస్తున్నపుడడిగాను.

"ఏమిటోయ్? పాటలు దంచేస్తున్నావ్"

"అవును బాబుగోరూ! బేండు మేళంలో శాన్సు దొరికినాది. పెళ్లిళ్ల సీజనొచ్చేసరికి నాలుగైదు పాటలు నేర్చుకోడం పూర్తిగావాలి." అన్నాడు హుషారుగా.

"నీ పాటలు కాదు గాని మా చెవులు తుప్పొదిలిస్తున్నావ్" అన్నాను నవ్వుతూ.

"నేర్చుకోడం కంద బాబూ! అట్టనే వుంటుంది. రెణ్ణెల్లాగండి. నా పాటిని గుమ్మయిపోతారు" అన్నాడు వుత్సాహంగా.



# నువ్వా? బాలవా?

తాతినేని వెంకట నరసింహారావు

అంటూ తన తాత ముత్తాతలు గొప్ప క్లారినెట్ విద్వాంసులనీ, తన తండ్రి మిలిటరీ డ్రెస్సు వేసుకుని బుర్ర మీసాలతో క్లారినెట్ వాయిస్తే వూళ్లో సుంటలంతా అన్నపానాలు మరచి చుట్టూ చేరేవారనీ వగైరా వగైరా చెప్పాడు. సింహాచలం వుత్సాహం చెడగొట్టడానికి మనస్కరించలేదు.

శ్రీమతి మూడు ఖచ్చితమైన అభియోగాలు తెచ్చింది.

సింహాచలం రాత్రీ పగలూ బేండుమేళం పాటలతో చుట్టుపక్కల అందరి ప్రశాంతతనీ చెడగొడుతున్నాడు.

మున్సిపాలిటీ స్థలంలో జబర్దస్తీగా పాక వేసుకుని వుంటున్నాడు.

లైసెన్సు లేకండా షాపు నడుపుతున్నాడు.

శ్రీమతి అభియోగాలు సబబుగా కనిపించక పోవడం నాకే ఆశ్చర్యం అనిపించింది. గవర్నమెంటు ఆఫీసర్ని కావడంవల్ల సహజంగా నాకు 'నెగెటివ్' దృక్పథం అంటే ఎడ్డెం అంటే తెడ్డెం అనడం బాగా అలవాటయింది. చెకోవ్ గాబోలు ఒకసారిలా అన్నాడు. "వృత్తి ధర్మంగా ఇతరుల బాధలతో సంబంధం వున్న వ్యక్తులు-అంటే న్యాయమూర్తులు, పోలీస్ అధికార్లూ, డాక్టర్లూ వగైరాలకు ఇతరుల చావు బ్రతుకుల్ని కూడా నిర్లక్ష్యంగా చూడటం అలవాటయి పోతుంది. కసాయివాడు తన పెరట్లోనే మేకల్ని గొర్రెల్నీ చంపుతూ కూడా రక్తాన్ని గమనించడు. వీళ్లూ అంతే" అని. ఆ లక్షణాలన్నీ సహజంగా నాకూ అలవడ్డాయి. ఇతరుల బాధలు నా కంటికి కనిపించడం మానివేశాయి. అలాంటి నాకు శ్రీమతి వాదం సబబుగా కనిపించకపోవడం ఆశ్చర్యంకాదూ ? నా హృదయం ఎంతగా కరుడు కట్టుకుపోయినా ఇంకా ఎక్కడో కాస్త స్పందన మిగిలివుంది. ఈ స్పందనే సింహాచలం అభివృద్ధిని గుర్తించ గలిగిందనుకుంటాను.


నేను మొట్టమొదట సింహాచలాన్ని ఒంటరివాడిగా గుర్తించాను. చెట్టు క్రిందే షౌరాలు చేస్తుండేవాడు. తరువాత చిన్న బడ్డీ షాపు పెట్టాడు. షాపుతో సింహాచలం హోదా పెరిగి నాక్రాపు కత్తిరించడానికి అర్హత సంపాదించుకున్నాడు. కొన్నాళ్లకు జంట కుదుర్చుకున్నాడు. షాపు ప్రక్కనే ఖాళీ స్థలంలో ఒక చిన్నపాకను భార్యాభర్తలిద్దరూ శ్రమించి తమ స్వంత చేతులతో కట్టుకున్నారు. ఈ ఇల్లు కట్టుకునే కృషే నా కుతూహలాన్ని బాగా రేకెత్తించింది. ఒక అతి చిన్న వ్యక్తి తన బ్రతుకుని సుఖవంతం చేసుకోవడానికింత బ్రహ్మాండమైన కృషిని నా కళ్లెదుటే జరుపుతుంటే చూడకండా ఎలా వుండగలను ? మా ఇంట్లో లాన్‌లో కూర్చుని చూస్తే మెయిన్ రోడ్డు మీద అంతా కనిపిస్తుంది. సాయంసమయాల్లో సింహాచలం మట్టిత్రవ్వి అతనిభార్య నెత్తిమీదకెత్తేవాడు. ఆమె నవ్వుతూ మోసుకువెళ్ళేది. ఆమె మట్టి మోస్తున్నా నా కళ్లకు సత్యభామ వయ్యారం కనిపించేది. అజంతా శిల్ప సౌందర్యం మనసులో మెదిలేది. రంభా, ఊర్వశి, తిలోత్తమ వగైరా బ్యూటీ అంతా మెదిలేవారు. సింహాచలం భార్య అంత అందగత్తె. మిసమిస లాడే యవ్వనం, ఆమె రాకుమార్తె అయివుంటే ఆమెకోసం యుద్ధాలు జరిగివుండేవి. కనీసం ఆమె ఒక కాలేజి స్టూడెంటయివున్నా పోటీలు పడిమరీ ఆమెను ఆరాధించేవాళ్లు.

నిజం చెప్పాలంటే ఆమెను చూసినప్పుడు నాకు కామోద్రేకంలాంటి వికారాలేమీ కలుగలేదు. ఏలాంటి చె[illegible]లంపూ రాలేదు. ఎందుకో పూజ్యభా[illegible] అప్సరసో శాపవశాన భూలోకంలో[illegible]లం భార్య అయివుంటుందనిపిం[illegible] సంసారం నాకు ముచ్చటగా కనిపించింది. సింహాచలం బడ్డీ పెట్టుకుని తన వృత్తిచేసుకుంటున్నాడు. ఇల్లు కట్టుకుని సంసారంలో సుఖంగా వుంటున్నాడు. బ్యాండుమేళంలో చేరి జీవితంలో మరో మెట్టు పైకి పోవాలని పట్టుదలతో సాధన చేస్తున్నాడు. ఇదితప్పెలా అవుతుంది? నాది ఎంత కర్ర పెత్తనం వుద్యోగం అయితే మాత్రం రోడ్డుమీద తన ఇంట్లో పాటలు పాడుకునేవాణ్ణి పిలిచి పాడొద్దని చెప్పడానికి అధికారం నా కెవరిచ్చారు ? రోడ్డుమీద లారీలూ, బస్సులూతిరగొద్దని శాసించగలనా? జంతువుల్నీ పక్షుల్నీ నిశ్శబ్దంగా వుండమని ఆర్డరు వెయ్యగలనా? ఇలాంటివేవీ చెయ్యలేని నేను సింహాచలానికి ఎలా చెప్పగలను?

మధ్యాహ్నం భోజనం కానిచ్చి నడుం వాల్చాను. మళ్లీపాట.

"ఓ ఓ ఓ...పిలక బావయ్యా...పిలక బావయ్యా..."

శ్రీమతి విసుక్కుంది. ఇంత చిన్న విషయాన్ని ఆమె అంతగా పట్టించుకోవడంనాకు నచ్చలేదు. ఇరుగుపొరుగన్న తరువాత




కొంచెం సర్దుబాటవసరం. ఇష్టమున్నా లేకపోయినా కొన్నిఅసౌకర్యాలు తప్పవని నచ్చజెప్పడానికి ప్రయత్నించాను.

సాయంత్రం లాన్‌లో కూర్చుని పేపరు చూస్తున్నాను. ప్రక్కింటి శాస్త్రికూడా వచ్చి కూర్చున్నాడు. శాస్త్రికూడా గవర్నమెంటు ఆఫీసరే. వేరే డిపార్ట్‌మెంటులో.

"ఓఓఓ... పిలక బావయ్య ... పిలక బావయ్యా..." మళ్లీ అదే పాట. నాకు శాస్త్రి అభిప్రాయం తెలుసుకోవాలనిపించింది.

"శాస్త్రిగారూ ! మీకీ సన్నాయి మేళం అసౌకర్యంగా లేదూ?" అన్నాను.

"చంపేశారు. చెవుల్లో దూది పెట్టుకుంటున్నాం." అంటూ నిజంగానే చెవుల్లో దూది చూపించాడు. శ్రీమతి కాఫీతో ప్రవేశించింది.

"అబ్బే శాస్త్రిగారూ ! ఆయనకు అతి శ్రావ్యంగా వినిపిస్తోందిట" దెప్పి పొడిచింది.

"అవునా రావుగారూ?" అంటూ శాస్త్రి ఆశ్చర్యపోయాడు.

"దీనికేదో పరిష్కార మార్గం చూడకపోతే మనం ఇక్కడుండలేం."

"అయితే ఏంచేద్దామంటారు ?"

"వాణ్ణి పిలిపించి వాయించొద్దని చెబుదాం ? అంతే. కొన్ని సందర్భాల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. తప్పదు మరి" అన్నాడు.

"అన్యాయం..."

"ఏం? రోజూ వాడు మనల్ని నానా హింసా పెట్టడం అన్యాయంకాదూ ?"

"వాడు మనల్నేమీ కావాలని బాధ పెట్టడంలేదు. వాడి బ్రతుకుతెరువుకోసం వాడి తాపత్రయం..."

"ఏదో ఒక త్రయం... మన కంటిమీద నిద్ర లేకుండా చేస్తున్నాడు. అయినా మీరు మరీ అంత సత్తెకాలంలో వుంటే ఎలా

గండి...'' అంటూ నౌకరు కుర్రాణ్ణి సింహాచలాన్ని పిలుచుకురమ్మని పురమాయించాడు. కొంచెంసేపట్లో సింహాచలం వచ్చాడు.

"దణ్ణాలు బాబూ !''

"కూర్చోవోయ్'' అంటూ లాన్ చూపించాడు శాస్త్రి. సింహాచలం వినయంగా కూర్చున్నాడు. చెప్పవలసిందంతా శాస్త్రి కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు. మెత్త మెత్తగానే నిష్కర్షగా కొంచెం కటువుగా చెప్పాడు. సింహాచలం తెల్లబోయాడు. తన సన్నాయివాద్యం మాకు అసౌకర్యంగా వుండటం నమ్మలేకపోయాడు.

"బాబూ! తమరు రెణ్ణెల్లోపిక పట్టండి. నేర్చుకోడం పూర్తయిపోతది'' అన్నాడు.

"రెణ్ణెల్లా ? అప్పటివరకూ మమ్మల్ని ఇల్లువిడిచి పొమ్మన్నావా ? చెప్పు'' అన్నాడు శాస్త్రి. సింహాచలంలోకూడా సహనం నశించిపోయినట్టుంది.

"అయితే నన్నే ఇల్లొగ్గేసి పొమ్మంటరా?'' అన్నాడు విసుగ్గా.

"నువ్వూ పోవద్దు. మేమూ పోము. అందరమూ కలిసి సహజీవనమే చేద్దాం. నువ్వు బేండుమాళం మానెయ్.''

"ఇదెక్కడన్యేయం బాబూ ? తమరు సెప్పండి'' అంటూ నావంక తిరిగాడు. సింహాచలం దృష్టిలో నేను కొంచెం సబబైన మనిషినని. న్యాయం సింహాచలం వైపునే వుందని మనసు చెబుతున్నా జవాబు చెప్పలేకపోయాను. సింహాచలం వెళ్లిపోయాడు.

# నువ్వు అబలవా ?

"చూశారా? చూశారా?వాడి పొగరు?...'' అంది శ్రీమతి. నాకు పొగరేమీ కనిపించలేదు. పిల్లిని గదిలో పెట్టి కొడితే ఏం చేస్తుంది ? గత్యంతరం లేక కలబడుతుంది. అదే చేశాడు సింహాచలం.

మర్నాడు శాస్త్రి ఒక టైపు చేసిన కాగితం తీసుకొచ్చి ముందు పెట్టాడు.

"ఏమిటది ?''

"సంతకం పెట్టండి.'' చదివి చూశాను. సింహాచలం మీద పోలీస్ కంప్లెయింట్.

"పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా శాస్త్రి గారూ ?''

"వాడు పిచ్చుకా? పిచ్చుకటండీ? అయినా మీరు సంతకం పెట్టండి. మిగతా పాపం అంతా నాది. సరేనా ?''

"నా వల్లకాదు''

"నే ... ంతకం పెట్టగల్ను. కాని పోలీ ..., మీ సంతకం చూస్తే వెంటనే ఒ... కుంటాడు.''

శ్రీమతి కూ.. నా మీద బాగా వత్తిడి తెచ్చింది. చెవిలో జోరీగలా పోరింది. పోరు భరించలేక చివరకు సంతకం పెట్టాను.

రెండు రోజుల తరువాత ఒక సాయంత్రం సింహాచలం భార్య భోరు భోరున ఏడుస్తూ వచ్చింది.

"ఏమిటీ పాడుసంత ?'' అంటూ శ్రీమతి వచ్చింది.

"బాబుగారూ ! దయుంచండి. ఆ దిక్కుమాలిన బేండు మేళం మాకొద్దు. ఉన్నది శాన. కలో గంజో తాగి తొంగుటము. ఆయన్ను పోలీసు టేషన్లో పెట్టినరు. కేసూ గీసూ అంత్రను. ఒగ్గిపించండి. బాబూ ! మీకు పుణ్యముంటుంది ... '' అని ఒకటే ఏడుపు.


నా మనసు చివుక్కుమంది. సింహాచలం పోలీసుస్టేషన్లో వున్నందుక్కాదు, సింహాచలం భార్య పోలీసుస్టేషనుకు వెళ్లినందుకు.

"సరే ! కేసూ గీసూ లేకుండా నేను చూస్తాను. నువ్వెళ్లు'' అని పంపించివేశాను. శ్రీమతి మూతి మూడు వంకర్లు తిరిగింది. వెళ్లిపోతున్న సింహాచలం భార్య వంక కొర కొరా చూసింది.

సింహాచలం భార్యని పోలీసు స్టేషన్లో వూహించుకోలేక పోయాను. ఎప్పుడో చూసిన సినిమాలో ఒక సీను గుర్తొచ్చింది. పది మంది రాక్షసుల చేతుల్లో ఒక ముక్కుపచ్చలారని అబల. బహు చమత్కారంగా చిత్రించాడు డైరెక్టరు. ఒక గులాబి పువ్వుని పది మంది రాక్షసులూ ఒకరి తరువాత ఒకరు వాసన చూశారు. పువ్వు వాడిపోయింది. అలాంటి అఘాయిత్యమేమీ సింహాచలం భార్యకు జరగలేదు గదా ? ఏదైనా జరిగితే ఆ పాపం నాది. వెంటనే పోలీసుస్టేషనుకు ఫోన్‌చేసి కంప్లెయింటుని వుపసంహరించుకుంటున్నానని చెప్పాను.

"అయితే మీ ఇష్టం సార్. నేను కేసు రిజిష్టరు చెయ్యను. రాస్కెల్ని ఒక ఉతుకు ఉతికాను. ఇహ మీకెలాంటి ఇబ్బందీ వుండదు'' హామీ ఇచ్చాడు ఇన్స్పెక్టరు.

ఆ సాయంత్రం సింహాచలం భార్యతో సహా మా ఇంటికొచ్చాడు. మనిషి బాగా నలిగిపోయాడు. శారీరకంగా కన్నా మానసికంగా బాగా కృంగిపోయినట్లు కనిపించాడు. తనకు జరిగిన అన్యాయానికి నిరసన తెలపలేదు సరిగదా తనకు అన్యాయం జరగటం న్యాయం అన్నట్లు కనిపించాడు.



"బాబుగారూ ?"

"ఏవిటోయ్ సింహాచలం ?"

"ఒక్క మనవి బాబూ! తెల్లారగట్ల పాడుకోవచ్చా ?" ప్రాధేయపడుతున్నట్లుగా అడిగాడు.

"వొద్దంటే వినవు. నీ ఎర్రి నీది" అంది సింహాచలం భార్య.

"నువ్వుండేస్" గసిరికొట్టాడు సింహాచలం.

"తెల్లారగట్లే కాదు. రోజంతా పాడుకో. వొద్దనడానికి నేనెవణ్ణి" అని చెప్పాలనిపించింది. నా అహం చెప్పనివ్వకండా అడ్డుపడింది.

"సరే!" అని మాత్రం అనగలిగాను. సింహాచలం ముఖంలో వెలుగు కనిపించింది. ఆ మాత్రం కన్సెషన్ కూడా నా వద్ద నుండి వస్తుందని అనుకునివుండడు. నేను సరే ననడం శ్రీమతికి నచ్చలేదు. అసలు నేను హోదాకు తగ్గట్టు కరుగ్గా వ్యవహరించడం లేదనీ, నా అధికార దర్పాన్ని చూపించడం లేదనీ, నాలాంటి ఆఫీసర్లు ఉండబట్టే దేశంలో అరాజకం ఇలా ప్రబలిపోతోందనీ ఆమె నమ్మకం. ఆ నమ్మకాన్ని మరోసారి నాముందు వల్లించింది.

ఆ విషయం అంతటితో ముగిసిపోతుందనుకున్నాను. కాని అలా జరుగలేదు.

పదిరోజుల తరువాత ఒకరోజు వుదయం రోడ్డుమీద బ్రహ్మాండమైన కోలాహలంగా వుంది. జనం చాలామంది గుమిగూడి తమాషా చూస్తున్నారు. ఒక రసికుడైన మంత్రిగారు పట్టణాల్లోని ఆక్రమణలను అందమైన అమ్మాయిల ముఖాలమీద స్ఫోటకం మచ్చలని చలోక్తిగా అన్నాడట. ఆ స్ఫోటకం మచ్చల్ని అంటే ఆక్రమణలను ప్లాస్టిక్ సర్జరీద్వారా తొలగించడమే ప్రస్తుత 'తొలగింపు' ఉద్యమానికి అర్థం కావచ్చు.

ముందు జాగ్రత్తగా సింహాచలం షాపులో సామాన్లన్నీ తీసి ఒకప్రక్కన పదిలంగా పెట్టి భార్యని కాపలా వుంచాడు. ఇంట్లో సామాన్లన్నింటినీ త్వరత్వరగా రోడ్డుమీదకు చేర్చి అందరితోపాటు భార్యాభర్తలిద్దరూ వినోదం చూడ్డానికి నిలబడ్డారు. ఒక ట్రాక్టరొచ్చి సింహాచలం బడ్డీని మోసుకుపోయింది. ఒక డోజరు సింహాచలం పాకని ఒక్క నిముషంలో నేలమట్టంచేసి విజయ గర్వంగా వెళ్లిపోయింది. భంగపడ్డా బ్రతిమాలినా లాభంలేదని వాళ్లకు తెలిసి వుంటుంది. అందుకే ఎవర్నీ ప్రాధేయపడలేదు. ఆ విధ్వంసకాండ పూర్తయినాక

# నువ్వు అబలవా ?

కొంచెం అల్లరి సద్దుమణిగాక మరోసారి ఇద్దరూ కూలిన కొంపదగ్గరకు వెళ్లి పుల్లా పుడకా ఏరుకున్నారు. నాకు ఎప్పుడో చదివిన ఒక సంఘటన మనసులో మెదిలింది. ఒక భూకంపం తరువాత అమెరికాలో ఒక పెద్ద మనిషి చెప్పుకోడాని కెవరూలేక అట్టబోర్డు మీద ఇలా రాసి పెట్టాడుట.

"ఆస్తి పోయింది. భార్యాబిడ్డలు పోయారు. సర్వం పోయింది. కాని నా ఆత్మ విశ్వాసం పోలేదు" అని తన పని తను చేసుకుంటున్నాడు.

సింహాచలం ఆత్మవిశ్వాసం నాకు తెలుసు. ఇలాంటి ఎదురుదెబ్బలు ఎన్నో తినివుంటారు.

> **బామ్ బ్**
>
> — జి. శ్రీకృష్ణ
>
> ఇండియా శాంతి అంటే
> అగ్రరాజ్యాలు భ్రాంతి అన్నాయి
> భారతీయులు అహింసంటే
> అంటే తెలేదన్నారు.
>
> గాం రికితే
> అతనికి ఎన్నారు.
>
> భరత దేశం ధర్మం అంటే
> చైనావారు తరిమి కొట్టారు.
>
> ఇండియా అణుబాంబ్ ప్రేలిస్తే
> 'రియల్లీ ఇటీజ్ ఎ గ్రేట్ కంట్రీ!'
> అన్నారు.

అయినా వాళ్లకు భవిష్యత్తుమీద నమ్మకం పోలేదు. ఆ రోజంతా చెట్టుక్రిందే గడిపి చీకటి పడగానే క్రొత్త జీవితం ప్రారంభించడానికి ఎక్కడికో వెళ్లిపోయారు. కొన్నాళ్ల తరువాత నేను జీపులో వెడుతూ సింహాచలం ఒక చెట్టునీడన తన వ్యాపారం చేసుకోవడం చూశాను.

దేశంలో మిగతా పథకాలన్నీ కుంటుతూ నడుస్తుండగా ఈ ప్లాస్టిక్ సర్జరీ — అంటే ఆక్రమణల తొలగింపు పథకం అంత స్పీడుగా అమలులోకి రావడానికేదో పెద్ద కారణం వుండితీరాలి. ఏ మంత్రిగారో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వుండాలనుకున్నాను. కాని అది నిజంకాదు. ఏ మంత్రిగారూ తాఖీదు లివ్వలేదు. దీనికంతటికీ మా శ్రీమతే కారణం అని తెలిసి నేను నమ్మలేకపోయాను. టౌన్ ప్లానింగ్ ఆఫీసరుగారి భార్యామణి, నా భార్యారత్నానికి చిన్ననాటి స్నేహితురాలుట. ఇద్దరూ కలిసి చదువుకున్నారుట. స్నేహితులన్న తరువాత ఒకరి కొకరు ఆ మాత్రం సాయం చేసుకోకపోతే ఎలా ? అలా నరుక్కొచ్చింది శ్రీమతి. అసలు శ్రీమతికి సింహాచలం దంపతులమీద ఎందుకంత కక్ష ? అది ఒక మిలియన్ డాలర్ ప్రశ్న. జవాబు శ్రీమతి చెప్పదు.

* * *

నా పొరుగు ఆసామీ శాస్త్రికి ఒక కలొచ్చిందిట. ఆ కలలో సాయిబాబా కనిపించి "ఏమిటోయ్ పంతులూ ? నా సందేశం నీవరకూ రాలేదా ? నీ మంచి కోరి చెబుతున్నాను. నన్ను నమ్మ..." అన్నాట్ట. శాస్త్రి కనిపించిన వాళ్లందరికీ ఈ సంగతి చెప్పాడు. కొందరు శాస్త్రి అదృష్టాన్ని కసూయపడ్డారు. కొందరు 'దేనికయినా అర్థముండాలి. దేవుడు కల్లో కనిపించడం మాటలా ?' అన్నారు. కొందరు భజన్లు చెయ్యమని సలహా ఇచ్చారు. శాస్త్రి ఉన్నట్లుండి పరమ భక్తుడయిపోయాడు.

భజన్లు ... అఖండ భజన్లు ... నగర సంకీర్తనలు ... అన్నదానాలు సాగిపోతున్నవి. నేను రెండు మూడుసార్లు భజన్లకు హాజరయ్యాను. బహుశా నాలో తగినంత సంస్కారం లేకనేమో నాకు నచ్చలేదు. భగవంతుణ్ణి గుట్టుచప్పుడు లేకుండా మనసులో ప్రార్థించుకోవడం ఈ భజన్లకన్నా ఏమాత్రం తక్కువన్నాయి భక్తి నాకర్థం కాలేదు. భజన్లు చేసినంత మాత్రాన దేవుడు దగ్గరై నాలాంటి మూఢుడికి దూరంగా జరిగిపోతున్న దాఖాలా ఎక్కడా కనిపించదు.

శాస్త్రి ఇంట్లో ఒకరోజు విభూతి పడిందన్నారు. మరో రోజు కుంకుమ పడిందన్నారు. జనం విపరీతంగా వెళ్లి చూస్తున్నారు. నేనూ వెళ్లి చూసొచ్చాను. క్షమించాలి. నాకు సంస్కారంలేని ఆలోచనే మనసులో మెదిలింది. 'విభూతి, కుంకుమా పడకపోతే, లడ్లూ, మైసూరు పాకులూ, రసగుల్లాలూ పడగూడదూ? అన్నం దొరక్క అలమటించిపోతున్న నిర్భాగ్యుల్ని వాళ్ల ఖర్మకు వదలి వెయ్యక అన్నం వర్షం కురిపించరాదూ? వర్షాలు లేనిచోట వర్షం కురిపించరాదూ?...

వగైరా...వగైరా..." ఆలోచనలు.

మొత్తంమీద శాస్త్రి అదృష్టవంతుడు. దేవుడు పిలిస్తే పలుకుతున్నాడు. ఈ మధ్య శాస్త్రి ముఖంలో ఒక క్రొత్త వెలుగు కనిపిస్తోంది. సాల్వేషన్ పొందిన తృప్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అంతటితో ఆగిపోలేదు. నన్నొక పామరుడిగా, సంస్కార హీనుడిగా జమకట్టి మాట్లాడుతున్నారు భక్తులు. తామేదో భగవత్సందేశాన్ని పూరంతా వెదజల్లుతున్నట్లు మాట్లాడేస్తున్నారు.

అసలు విషయానికొద్దాం. చల్లకొచ్చి ముంతదాయటమెందుకు ? శాస్త్రి ఇంట్లో భజన్లు నాకు కొంచెం ఇబ్బందిగా వుంది. వారానికి నాలుగురోజులు — పాతిక ముఫ్ఫై గొంతులొక్కసారిగా రెండు గంటలసేపు ... భక్తి గీతాలే అయినప్పటికీ, ప్రశాంతతని కోరుకునే నాకు సరిపడలేదు. అయినాతప్పదు. పొరుగువాడు. సహించి వూరుకోవలసిందే.

"ఇదే పరిస్థితి అమెరికాలో వుంటే ఏం జరుగుతుంది?" అని ఒక అమెరికా నుండి తిరిగొచ్చిన స్నేహితుణ్ణడిగాను.

"పొరుగువాడు మర్యాదగా ఒక చీటీ పంపించి వుండేవాడు"

"ఏమని ?"

"మిత్రమా! రాజ్యాంగం నీకు స్వేచ్ఛగా బ్రతికే అవకాశం ఇచ్చింది. అంతేగాని నా స్వేచ్ఛను హరించే హక్కు నివ్వలేదు. సామరస్య పూర్వకంగా ఈ సమస్యను మనలోమనం పరిష్కరించుకో లేకపోతే చట్టం పరిష్కరిస్తుంది" అని అన్నాడు.

"ఆ స్థాయికిమనం ఎప్పుడెదుగుతామో?" అని గొణుక్కున్నాను.

"ఏమిటోయ్ గొణుక్కుంటున్నావ్"

"ఏమీలేదు" బొంకేశాను.

శాస్త్రి ఇంట్లో అఖండభజన సప్తాహం జరుగుతోంది. అంటే వారం రోజుల పాటు నిర్విరామంగా రిలే భజనలు చెయ్యడమన్న మాట.

"ఈ వారం రోజులూ హైదరాబాద్ వెళ్దామా?"

"పిల్లల చదువులూ?" అంది శ్రీమతి.

"ఇప్పుడు మాత్రం ఏమంత వంటపడు తుందంటావ్?"

భక్తులు లీనమై లయబద్ధంగా పాడు తున్నారు.

"విఠ్ఠల...విఠ్ఠల...హై...హై..." జోరుగా సాగుతోంది. మా పిల్లలు లంచనుగా చదువులు మానేసి కూర్చున్నారు. నాకెందుకో సింహాచలం గుర్తొచ్చాడు. బ్రతుకు తెరువు కోసం పాటలు సాధన చేసుకుంటున్న సింహాచలాన్ని కొంపా గోడూ పీకి నిర్దాక్షిణ్యంగా గెంటివేశాము. ఒక కొంటె ఆలోచనొచ్చి శ్రీమతిని పిలిచాను.

"శాస్త్రి మీద పోలీసు కంప్లెయింట్ ఇస్తున్నాను." అన్నాను. శ్రీమతి నన్నదోరకంగా చూసింది.

"మీకు మతిగాని పోతోందేమిటి ?" అంది పైగా.

"నా ప్రశాంతతని భంగపరచే హక్కు వాళ్లకు లేదు" అన్నాను కాగితం మీద కలం పెడుతూ.

"ఇరుగూ పొరుగూ... ఆ మాత్రంసర్దుకోవాలి" అంది.

"సింహాచలం ఇరుగూ పొరుగూ కాడా ? వాడికొక న్యాయం, శాస్త్రికొక న్యాయమా?" అన్నాను. నాపోలిక శ్రీమతికి నచ్చలేదు. కొంటెగా నా వంక ' ంది.

"నిజానికి సింహా నా కేమీ ఇబ్బంది కలిగించలేదు

"అయితే ఎందు- ్యంకట్టు కున్నావ్ ?"

"ఏం ? మీకు బాధగా వున్నట్లుంది పాపం"

"అవును. బాధగానే వుంది"

"అయితే నేను చేసింది తప్పుకాదు"

"సరేలే. కారణంచెప్పు"

శ్రీమతి కొంచెంసేపాగింది.

"తోడేలూ–మేకా కథ మీకు తెలుసుగా ? తోడేలు తిన్నగావెళ్లి మేకను చంపలేక పోయిందా ? తగూ పెట్టుకుంది ?"

తోడేలేమిటి ? మేకేమిటి ? నా కంతా తికమకగా వుంది.

"అయితే ఇంతకూ నువ్వు తోడేలువెందు కయినట్టు ?"

"మీ కోసం"

"అంటే ?"

"మీరు రోజూ సాయంత్రాలు లాన్‌లో కూర్చుంటారు. సింహాచలం భార్య మీ ముందు పిట పిట లాడుతూ తిరగడం నాకు నచ్చలేదు. పైగా మీరు వాళ్లమీద ప్రత్యేకంగా చూపిస్తున్న కుతూహలం మరీ ప్రమాదకరంగా కనిపించింది. నా జాగ్రత్త నేను పడ్డాను..."

నా మెదడు కొంచెంసేపు మొద్దుబారి పోయింది. భూమి తల క్రిందులుగా కనిపించింది. ఆ యవస్థలో ఏదో వాగేశాను "రాక్షసీ! నువ్వు? అబలవా?..." అని.

